'గడపగడపకు'తో గ్రామాల అభివృద్ధి

ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు


సంక్షేమ క్యాలెండర్‌ను లబ్ధిదారుల కటుంబాలక అందిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

నిడమర్రు: పల్లెల్లో స్వయంగా సమస్యలు తెలుసకుని పరిష్కరించి మరింత అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వంతో సాధ్యమని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రం నిడమర్రులో ఉదయం 8 గంటల నుంచే గడపగడపకూ మన ప్రభుత్వం ఉత్సాహంగా ప్రారంభమైంది. నియోజకవర్గంలో చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం 153వ రోజుకు చేరుకుందని మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ప్రతీ గడపలో ప్రభుత్వం అందుతున్న సంక్షేమ ఫలాలు ఆయా కుటుంబాలకు వివరించి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామ సచివాలయం సిబ్బందికి అందుతున్న ఫిర్యాదులు, ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించేలా మండలస్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నవరత్నాలతో ప్రతీ కుటుంబం ప్రభుత్వ పరంగా ఏదో ఒక ఆర్థిక భరోసా పొందిందన్నారు. ఆ వివరాలు ప్రజలకు, లబ్ధిదారులకు తెలియపరిచేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీ వద్దకు పంపించారని లబ్ధిదారులతో వాసుబాబు అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కోడే కాశి, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, సర్పంచ్ పాటూరి ఉమా మహేశ్వరరావు, ఉప సర్పంచ్ పోలిశెట్టి మురళి, ఆర్బీకే మండల చైర్మన్ పోలిశెట్టి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గుడెసే జాన్‌బాబు, ఎంపీటీసీ సభ్యులు దుసనపూడి సత్యనారాయణ, ముదునూరి త్రివేణి, మజ్జి శ్రీను, సర్పంచ్‌లు ముగ్గళ్ల యకోబు, దెందుకూరి సూర్యకాంతం త్రిమూర్తిరాజు, సొసైటీ అధ్యక్షుడు దాట్ల శివవర్మ, మండా మురళి, రుద్ర సుబ్బారావు, దూలం దాత్రిరావు, సెలం శెట్టి బాబులు, వగ్వాల నాని, అంబళ్ల శ్రీను, పతివాడ శ్రీను, జనపర్తి శ్రీను పాల్గొన్నారు.

క్లుప్తంగా

గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు

భీమడోలు: వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మంగళవారం శాఖా గ్రంథాలయాల్లో శిక్షణ తరగతులు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కథలు చెప్పడంతో పాటు వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. భీమడోలు, పూళ్ల, గుండుగొలను శాఖా గ్రంథాల యాల్లో గ్రంథపాలకులు కె.శ్రీనివాస్, డీఎస్‌బీ అమర్‌నాథ్, జి.నాగమణిలు ఆధ్వర్యంలో, యోగా టీచర్ కురెళ్ల కిషోర్ గేదెల ఈశ్వరీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు.

గణపవరంలో..

గణపవరం: మండలంలోని పిప్పర శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కాకరశ్యాం పరిశీలించారు. వేసవి శిబిరాలను విద్యార్థులు వినియోగించుకోవాలన్నిరు. కార్యక్రమంలో గుడ్ల వెంకట కృష్ణారావు, ఐవీఎస్‌రాజు, పి.గోవింద్, గ్రంధపాలకుడు పి.రంగారావు పాల్గొన్నారు.

దెందులూరులో..

దెందులూరు: విద్యార్థులకు గ్రంథాలయ శాఖ వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించడం స్వాగతించదగ్గ విషయమని దెందులూరు గ్రంథాలయ అధికారి రాజ్యలక్ష్మి, పోతునూరు గ్రంథాలయాధికారి జాన్‌బాబు, దెందులూరు గ్రంథపాలకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం దెందులూరు, పోతునూరు గ్రంథాలయాల్లో ప్రత్యేక శిక్షణ శిబిరాల కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.

పళ్లెం ప్రసాద్‌కు మంత్రి నాగార్జున పరామర్శ

దెందులూరు: ఫారెస్ట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పళ్లెం ప్రసాద్ మంగళవారం విజయవాడలోని లిబర్టీ వైద్యశాలలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగ నాగార్జున పరామర్శించారు. ఆరోగ్యం, వైద్యసేవలు, కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పళ్లెం ప్రసాద్‌కు మరింత మెరుగైన వైద్యసేవలందించాలని వైద్యులను మంత్రి కోరారు. ప్రసాద్ త్వరితగతిన కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

పేదల ఆర్థిక స్వావలంబనే పథకాల లక్ష్యం


కొక్కిరపాడులో లబ్ధిదారులకు ఇళ్ల స్థల పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదపాడు: పేదల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నవరత్న పథకాలు ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి తెలిపారు. మండలంలోని కొక్కిరపాడులో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి గడపగడపకూ వెళ్లి వారికి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీలు నిర్మించాలని, రహదారులు అభివృద్ధి చేయాలని, ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి రుణం అందించాలని కొంతమంది కోరారు. దీంతో వెంటనే సంబంధిత శాఖాధికారులను ఆయన ఆదేశించారు. పేదల పక్షపాతి సీఎం జగన్ ప్రతి కుటుంబానికి రూ.1లక్ష నుంచి రూ.7లక్షల వరకు లబ్ధి చేకూర్చారని వివరించారు. జగనన్న ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేసారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు తమ మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెదపాడు మండల కన్వీనర్ అప్పన ప్రసాద్, జెడ్పీటీసీ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు, ఎంపీపీ బత్తుల రత్నకుమారి ఏసురాజు, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, స్థానిక సర్పంచ్ మరీదు రెడ్డియ్య, ఎంపీటీసీ వీరంకి బుజ్జి, మాజీ సర్పంచ్ వీరంకి రంగారావు, తహసీల్దార్ జీ విజయకుమార్ రాజు, ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి, ఏపీఎం దాసరి సుమలత, ఈఓ ఆర్డీ ఎస్ సూర్యకుమార్ పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

పెదపాడు: అప్పనవీడులోని అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమజ్జయంత్యుత్సవాలను ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మంగళవారం ప్రారంభించారు. అనంతరం సాంస్కృతిక కళావేదికను ప్రారంభించారు. ఎమ్మెల్యే స్వామికి ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. పెదపాడు మండల కన్వీనర్ అప్పన ప్రసాద్, జెడ్పీటీసీ ఘంటా పద్మశ్రీప్రసాదరావు, పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి వైస్ ఎంపీపీ అప్పన పద్మావతి, రైతు విభాగం మాజీ అధ్యక్షుడు ఆళ్ల సతీష్ చౌదరి జెడ్పీ వైస్ చైర్మన్ విజయబాబు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'జగనన్నకు చెబుదాం'

దెందులూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ప్రారంభించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం బాధిత ప్రజలందరికీ ఎంతో మేలని దెందులూరు తహసీల్దార్ ఎస్వీ నాంచారయ్య, ఎంపీడీఓ ఏబీపీవీ లక్ష్మి అన్నారు. మంగళవారం దెందులూరు తహసీల్దార్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్లు చౌదరి, రాజేంద్రప్రసాద్, ఏపీఓ దశరధరామ్‌జీ, ఏపీఎం వేణుగోపాల్, ఎంఈఓ సీహెచ్ బుద్దావ్యాస్, పాల్గొన్నారు.

భీమడోలులో..

భీమడోలు: మండలంలోని పోలసానిపల్లి సచివాలయంలో మంగళవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమ ప్రారంభం సందర్భంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగాన్ని సర్పంచ్‌తో పాటు పాలకవర్గం, సచివాలయ ఉద్యోగులు వీక్షించారు. సర్పంచ్ షేక్ రహీమాబేగం హసేనా, ఎంపీటీసీ సభ్యురాలు అంబటి దేవీ నాగేంద్రప్రసాద్, వీఆర్వో డి.సింహాచలం పాల్గొన్నారు.

ఉంగుటూరులో..

ఉంగుటూరు: ' జగనన్నకు చెబుదాం' ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక కమ్యూనిటీ హాల్‌లో అధికారులు , ప్రజాప్రతినిధులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగాన్ని వీక్షించారు. పంచాయతీ కార్యదర్శి కేవీ గిరిధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీపీ ఘంటా శ్రీలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు పెనుగొండ బాలకృష్ణ, సందక రాంబాబు పాల్గొన్నారు.



ప్రధానోపాధ్యాయులతో సమావేశం

భీమడోలు: బడిఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే బాధ్యత ప్రధానోపాధ్యాయులపై ఉందని భీమడోలు ఎంఈవో డి.సాంబశివరావు అన్నారు. భీమడోలు మండల విద్యావనరుల కేంద్రంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయలుతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. బడిబాట కార్యక్రమం, డ్రాపవుట్స్ లేకుండా చూడడం, నాడు నేడు పనులు, బాలకార్మికులు నిర్మూలన, చదవడం మాకిష్టం తదితర అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు తోట పుష్పావతి, ఎస్‌బీటీ సుందరి, జి.కనకసునీత తదితరులు పాల్గొన్నారు.











జగనన్న శాశ్వత భూ హక్కుపై అవగాహన

భీమడోలు: జగనన్న శాశ్వత భూ హక్కు భూరక్ష పథకం అద్భుత కార్యక్రమమని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ షంషూద్దీన్ అన్నారు. గుండుగొలను పంచాయతీ కార్యాలయం వద్ద జగనన్న శాశ్వత భూ హక్కు భూరక్ష పథకంపై రైతులు, గ్రామస్తులకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దార్ షంషూద్దీన్ మాట్లాడుతూ ఈ పథకంలో భూములను రీసర్వే చేస్తే భూ వివాదాలకు చెక్ పడుతుందన్నారు. కార్యక్రజుమంలో ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు, మండల సర్వేయర్ ధర్మారావు, ఆర్ఐ కిరణకుమారి, కందులపాటి శంకర్, వి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



మద్యం బాటిళ్ల స్వాధీనం

గణపవరం: మండలంలోని మల్లపరాజుపేట కూడలివద్ద రహస్య ప్రదేశంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు అందిన సమాచారంతో మంగళవారం గణపవరం ఎస్సై వేముల వెంకటేశ్వరరావు ఆకస్మిక దాడిచేసి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతనివద్దనుంచి 26 క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదుచేసి కోర్టులో హాజరుపరచినట్లు ఎస్సై తెలిపారు.

నేడు, రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఉంగుటూరు: నల్లమాడు సబ్ స్టేషన్. మరమ్మతుల నిమిత్తం సబ్ స్టేషన్. 10 ,11 తేదీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్ శాఖ డీఈ ఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నల్లమడు, రామచంద్రపురం, ఎర్రమిల్లిపాడు, గోపాలపురం, పందిరెడ్డిగూడెం, కంసాలగుంట గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆస్పత్రిలో కాన్పు సురక్షితం

గణపవరం: ఆస్పత్రిలో కాన్పు శ్రేయస్కరమని, ముఖ్యంగా ప్రభుత్వం ఆస్పత్రిలో మరింత సురక్షితమని గణపవరం మండలం పిప్పర పీహెచ్‌సీ వైద్యాధికారిణి డా.కె.ప్రియాంక అన్నారు. మంగళవారం పిప్పర పీమెచ్‌సీలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గర్భిణి అని తెలియగానే 3వ నెల లోపు తమ పేర్లు పీహెచ్‌సీలో నమోదు చేసుకోవాలన్నారు. గర్భిణులు ప్రతీ నెలా క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు, రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కాకర శ్యాంసన్, ఐవీ రాజు, విజయ్, ఆరోగ్యసహాయకుడు నామాల రాజు, పీహెచ్‌ఎన్ అన్నాకుమారి తదితరులు పాల్గొన్నారు.

